## వారంరోజుల్లో భూసమస్యలను పరిష్కరిస్తాం



యాద్గార్‌పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న రైతు సదస్సు

కీసర,మే6: భూ సంబంధిత ఫిర్యాదులను వారం, పది రోజుల్లో పరిష్కరిస్తామని ఆర్టీవో వెంకట ఉపేందర్‌రెడ్డి తెలిపారు.దమ్మాయిగూడ మున్సిపాల్టీ పరిధి మంగళవారం తిమ్మాయిపల్లి,యాద్గార్ పల్లి తదితర గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. అసైన్డ్‌భూములు, పేర్లు మార్పులు, ప్రొహిబిషన్ ల్యాండ్ వంటి సమస్యలకు సంబంధించి ఆయా గ్రామాల రైతులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆర్టీవో మాట్లాడుతూ కోర్టు కేసులుంటే మాత్రం పెండింగ్ పెడతాయన్నారు. రైతుల నుంచి ఎలాంటి దరఖాస్తులు వచ్చిన వాటిని తీసుకొని వారికి రశీదులను అందజేయాలని అధికారులను ఆర్టీవో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్‌కుమార్, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమానికి కార్మిక శాఖ కృషి



చలివేంద్రాన్ని ప్రారంభింస్తున్న జిల్లా కార్మిక శాఖ అధికారి సాయి సుమన్ తదితరులు

చర్లపల్లి, మే 6 : కార్మికుల సంక్షేమానికి జిల్లా కార్మిక శాఖ కృషి చేస్తుందని మేడ్చల్ జిల్లా కార్మిక శాఖ అధికారి సాయి సుమన్ పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని పెద్ద చర్లపల్లిలో దుర్గామాత భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు.అనంతరం దుర్గామాత భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వెంకటయ్య, మందుల మల్లేశ్‌లు కార్మిక శాఖ అధికారి సాయి సుమన్‌ను సన్మానించారు. ఈ కార్యాక్రమంలో భవన నిర్మాణ కార్మికులు సత్తయ్య, వెంకట్‌రెడ్డి, అంజయ్య, మోడి మల్లేశ్, కృష్ణ, తూర్పాటి స్వామి, యాకయ్య, సింహచలంలతో పాటు పెద్ద సంఖ్యలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నాగారం మున్సిపల్ డీఈగా సంతోష్



బాధ్యతలు స్వీకరించిన సంతోష్

మేడ్చల్ కలెక్టరేట్, మే 6: నాగారం మున్సిపాలిటీ డీఈగా సంతోష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన డీఈ రఘు ఏసీబీ అధికారులకు పట్టుబడడంతో జీహెచ్ఎంసీలో పని చేస్తున్న డీఈ సంతోష్ నాగారం మున్సిపాలిటీకి బదిలీపై వచ్చారు. మంగళవారం మున్సిపల్ అధికారులు, సిబ్బంది డీఈని శాలువాతో సత్కరించారు.

# మౌలిక వసతులు కల్పిస్తాం:ఎమ్మెల్యే



ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందిస్తున్న పలు కాలనీల వాసులు

నేరేడ్‌మెట్/ మల్కాజిగిరి, మే 6: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మచ్చ బొల్లారం డివిజన్ శ్రీ శివగంగ కాలనీలో త్రీ ఫేస్ విద్యుత్‌తో పాటు సీసీ రోడ్లను ఏర్పాటు చేయాలని మంగళవారం ఎమ్మెల్యేకు నాయకులు వినతి పత్రం అందజేశారు.అదేవిధంగా వినాయకనగర్ , చంద్రగిరి కాలనీ, లక్ష్మినగర్, ఆకుల నారాయణ కాలనీ, ఎన్‌హెచ్‌బి కాలనీ, బండ చెరువు, లాల్‌వాణి నగర్ కాలనీ తదితర కాలనీల్లో డ్రైనేజీ సమస్య, విద్యుత్ దీపాల వేయించాలని స్పీడ్ బ్రేకర్లు, సీసీ టీవీలను ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పొందుపరిచి ఎమ్మెల్యేకు అందజేశారు.అదేవిధంగా వెంకటాపురంకు చెందిన రవీందర్ కుమార్ గౌడ్‌కు రూ. 10,500 సీఎం సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మర్రి మాట్లాడుతూ శ్రీ శివగంగ కాలనీ, హనుమాన్ టెకుడి కాలనీ విద్యుత్ లోవోల్టేజ్ సమస్య సింగిల్ ఫేజ్ టు త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా తోపాటు అంతర్గత రోడ్లను మరమ్మతులు చేయిస్తామని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరిస్తామని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పరశురాంరెడ్డి, వెంకన్న, హేమంత్ రెడ్డి, తులసి సురేష్, బాలకృష్ణ, ఫరీద్, అనిల్ కిశోర్, రమేష్, కాలనీ అధ్యక్షుడు బి.కే. శ్రీనివాస్, స్వరూప రాణి, శ్రీనివాస్, అనిత, జనార్దన్,పలు కాలనీ వాసులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

# అర్హులకే పథకాలు అందించాలి

### అధికారులకు కలెక్టర్ ఆదేశం



అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ కలెక్టరేట్, మే 6: ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం వంటి పథకాలు అర్హులకే అందించాలని కలెక్టర్ గౌతమ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం రాజీవ్‌యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లపై అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. పరిశీలనలో అర్హత ఉన్న దరఖాస్తులను బ్యాంకర్స్ లాగిన్‌లోకి పంపాలని, ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయని ప్రతాలను అభ్యర్థులకు ఫోన్ చేసి తెప్పించుకొని బ్యాంకర్స్ లాగిన్‌లోకి పంపాలని సూచించారు. అర్హత లేని దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టాలని, ఏవి కూడా రిజెక్టు చేయకూడదని కలెక్టరు తెలిపారు. బ్యాంకర్స్ తప్పనిసరిగా సిబిల్ స్కోర్ వెరిఫై చేయాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టరు ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ఎంతవరకు పూర్తయితే ఎప్పటికప్పుడు లబ్ధిదారుల జాబితాను ఆన్‌లైన్‌లో తనకు పంపాలని కలెక్టరు సూచించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ కాంతమ్మ, డీఆర్డీవో సాంబశివరావు, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, బీసీ సంక్షేమ శాఖాధికారి విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోసిస్, హౌసింగ్ ఈడీ రమణ మూర్తి, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు,అధికారులు ఉన్నారు.

## పార్కు స్థలం కబ్జాపై కమిషనర్‌కు ఫిర్యాదు



పోచారం మున్సిపాలిటీ సాయిగణేష్ కాలనీ పార్కు స్థంలో అక్రమ నిర్మాణాలు

పోచారం,మే6: పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ సర్వే నంబర్ 17,47లో ఏర్పాటు చేసిన పార్కు స్థలం దాదాపు 200 గజాల స్థలాన్ని కబ్జా చేయడంతో సాయి గణేష్ కాలనీ వాసులు మంగళవారం కమిషనర్ వీరారెడ్డికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం పార్కు స్థలంలో నిర్మాణాలను చేపడుతున్నాడని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. అక్రమ నిర్మాణాలను తొలగించి,మున్సిపాలిటీ పార్కు స్థలంగా బోర్డును ఏర్పాటు చేసి రక్షించాలని కోరారు.సాయిగణేష్ కాలనీ వాసులు చేసిన ఫిర్యాదు మేరకు పార్కు స్థలంలో అక్రమ నిర్మాణాలను చేపడుతున్న వ్యక్తికి నోటీసులు జారీచేసి నిర్మాణాలను తొలగిస్తామని కమిషనర్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు.

## ఉప్పల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

ఉప్పల్, మే 6:సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం నాచారం డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో అభివృద్ధి పనులకు మంగళవారం భూమి పూజ చేశారు. రూ.10 లక్షల నిధులతో స్నేహపురి కాలనీ డాక్టర్ సైదయ్య దవాఖాన ఎదుట పార్క్ లోపల ఓపెన్ జిమ్ ఏర్పాటుకు అలాగే రూ.50 లక్షల నిధులతో అన్నపూర్ణ కాలనీలోని బుడగ జంగాల శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్‌శేఖర్ తో కలిసి భూమి పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి కాలనీవాసులు కలిసి రావాలని పేర్కొన్నారు. సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే తప్పక పరిష్కారానికి చేయూతనందిస్తానని చెప్పారు.కార్యక్రమంలో పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్, డి.బాలకృష్ణ, కాలనీ వాసులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## చర్లపల్లి రైల్వే టెర్మినల్‌లో భద్రతా చర్యలు చేపట్టాలి




చర్లపల్లి రైల్వే టెర్మినల్ వద్ద ధర్నా చేపట్టిన సీఐటీయూ నాయకులు

చర్లపల్లి, మే 6 : చర్లపల్లి రైల్వే టెర్మినల్‌లో భద్రతా చర్యలు చేపట్టి రైల్వే ప్రమాదాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి, చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు పేర్కొన్నారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌లో ఇటీవల గాలివానకు కూలిపోయిన షెడ్ల మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలని కోరుతూ రైల్వే టెర్మినల్‌లో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కూలిపోయిన రైల్వే షెడ్ల మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలని వారు కోరారు. అదేవిధంగా రైల్వేలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, రైల్వేను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరించే చర్యలను ఆపాలన్నారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు చంద్రశేఖర్, సీహెచ్.ప్ర సాద్, ఎమ్మెస్.రావు, శరత్‌బాబు, కేవీ.చారి, హరి ప్రసాద్, రవీందర్‌రెడ్డి, పండయ్య, బాలకృష్ణ, నర్సింహ, గణేశ్, సుబ్రమణ్యాం, షణ్ముఖ, జయంత్, సతీష్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీఈడీ పరీక్ష ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని ఎంపీఈడీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీఈడీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania. ac.inలో చూసుకోవాలని సూచించారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రంలో అన్ని సమస్యలే..




రైల్వే స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు



వైద్యాధికారితో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి సత్యం

మేడ్చల్, మే 6 : మేడ్చల్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో అన్ని సమస్యలేనని,వాటి పరిష్కరానికి ఈ నెల 12న చలో కలెక్టరేట్ పేరుతో ధర్నా నిర్వహించనున్నట్టు సీపీఎం జిల్లా కార్యదర్శి సత్యం తెలిపారు. మేడ్చల్ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం సీపీఎం నాయకులు సందర్శించారు. కేంద్రంలో కలియ తిరిగి, పరిస్థితులను తెలుసుకున్నారు. రోగులు, వైద్యులు, సిబ్బందితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి సత్యం మాట్లాడుతూ మేడ్చల్ ప్రభుత్వ హాస్పిటల్ లో అనేక సమస్యలు ఉన్నాయన్నారు. ఏడుగురు డాక్టర్లు డిప్యూటేషన్‌పై వచ్చి పని చేస్తున్నారని, ఒక్క రెగ్యులర్ డాక్టర్ కూడా లేడన్నారు. ఐదుగురు సిబ్బందితో దవాఖానను నడిపించడం సాధ్యమా అని ఆయన ప్రశ్నించారు.రెగ్యులర్ వైద్యులను నియమించడంతో పాటు సిబ్బందిని పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. డ్రైనేజీ సమస్యతో రోగులు, డాక్టర్లు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈనెల 12వ తేదీన చలో కలెక్టరేట్ నిర్వహించి, కలెక్టర్ దృష్టికి సమస్యలను తీసుకెళ్తామన్నారు.

### రైల్వే స్టేషన్ ఎదుట సీఐటీయూ ధర్నా

రైల్వే రంగాన్ని ప్రైవేటుపరం చేయొద్దని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణంలోని రైల్వే స్టేషన్ ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ నరేష్ మాట్లాడుతూ రైల్వే ప్రైవేటీకరణ వల్ల సరుకు రవాణాచార్జీలు పెరగటంతో పాటు వస్తువుల ధరలు పెరుగుతాయన్నారు. ప్రభుత్వం రైల్వే ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి నరేష్, నాయకులు నర్సింగ్ రావ్, ప్రశాంత్, రమేష్, కొమురయ్య, చంద్రశేఖర్, అశ్విని, పూజ, నర్సింగ్ రావు, భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిషనర్‌ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



కాప్రా, మే 6: జీహెచ్ఎంసీ నూతన కమిషనర్‌గా ఇటీవల పదవీబాధ్యతలు స్వీకరించిన ఆర్వీ కర్ణన్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గానికి సంబంధించి పలు విషయాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, గంధం నాగేశ్వర్‌రావు, మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల్‌కు పూర్వ వైభవం కల్పించాలి



ఘట్‌కేసర్ పోస్టాఫీసు వద్ద సీఎంకు ఉత్తరాలు పోస్టు చేస్తున్న పూర్వ విద్యార్థులు

ఘట్ కేసర్, ఏప్రిల్ 6: గురుకుల్ విద్యాలయానికి పూర్వవైభవం కల్పించే వరకు 'ఉత్తరాల ఉద్యమాన్ని' కొనసాగిస్తామని గురుకుల్ పూర్వ విద్యార్థి మానుకకుమార్ అన్నారు. ఘట్ కేసర్ పట్టణంలోని గురుకుల విద్యాలయాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి నుంచి మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలకు మంగళవారం ఉత్తరాలను పోస్ట్ చేశారు. గురుకుల విద్యాలయాన్ని అభివృద్ధి చేయటంలో పాలకులు, అధికారులు విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఘట్ కేసర్ మాజీ సర్పంచ్ యాదగిరి యాదవ్ ప్రారంభించిన సేవ్ గురుకుల్ ఉత్తరాల ఉద్యమానికి ప్రభుత్వం దిగి వచ్చేవరకు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ ఫిజిక్స్ విభాగం హెడ్‌గా ప్రొఫెసర్ ప్రసాద్

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగం హెడ్‌గా ప్రొఫెసర్ ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు ఓయూ రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేశారు. నియామక పత్రాన్ని ఓయూ వీసీ చేతుల మీదుగా ప్రొఫెసర్ ప్రసాద్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అధ్యాపకులు, అధికారులు, పరిశోధిక విద్యార్థులు అభినందించారు.

## కారు ఢీకొని కార్మికుడు మృతి

శేరిలింగంపల్లి, మే 6: కారు ఢీ కొట్టడంతో ఓ జీహెచ్ఎంసీ కార్మికుడు మృతి చెందిన సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం... మహారాష్ట్ర నాందేడ్ ప్రాంతానికి చెందిన ఆత్రి ఆనంద్ పవార్ (46) బతుకు దెరువు నిమిత్తం నగరానికి వలస వచ్చాడు. శేరిలింగంపల్లి జీహెచ్ఎంసీలో కార్మికునిగా పని చేస్తున్నాడు. కాగా మంగళవారం మధ్యాహ్నంఆనంద్ సెంట్రల్ యూనివర్సిటీ రెండో గేట్ సమీపంలో వాటర్ ట్యాంకర్ ఆపారు. మొక్కలకు నీళ్లు పోసేందుకు మోటార్ స్టార్ట్ చేయాలని పెట్రోల్ పోస్తున్నాడు. ఆ సమయంలో ట్యాంకర్ కు కొద్ది దూరంలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఉమాశంకర్ నిసాన్ సన్నీ కారును రోడ్డుకు ఆపి పండ్లు కొనేందుకు వెళ్లాడు. హ్యాండ్ బ్రేక్ పడకపోవడం ఏటవాలుగా ఉండటంతో కారు ముందుకు వెళ్లింది. ట్యాంకర్ వద్ద మోటార్ను సరి చేస్తున్న ఆనంద్ ను ఢీ కొట్టింది. నడుముకు తీవ్ర గాయాలు కావడంతో ఆనంద్‌ను ఉమా శంకర్ కేర్ ఆస్పత్రికి తరలించాడు. కొద్ది సేపటికే మృతి చెందినట్లు డాక్టర్లు దృవీకరిం చారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నారు.

## మోసగాడికి రిమాండ్

పీర్జాదిగూడ: ఓ మోసగాడిని రిమాండ్‌కు తరలించిన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం.. బోడుప్పల్ జ్యోతి నగర్ కాలనీకి చెందిన మావిళ్ళపల్లి అభిలాష్ రెడ్డి తన బంగారాన్ని ముత్తూట్ ఫైనాన్స్ బోడుప్పల్ బ్రాంచ్‌లో రూ 5.35లక్షలకు తాకట్టు పెట్టానని వీటిని విడిపించాలని స్థానికంగా ఉన్న రిలియెంట్ క్రెడిట్ లిమిటెడ్ బ్యాంకును సంప్రదించాడు. దీంతో బ్యాంకు సిబ్బంది గోల్డ్‌లోన్ పేపర్లు తన ఐడీ ప్రూఫ్‌లను పరిశీలించి ఈనెల 25న రూ 5.35 లక్షలను అభిలాష్ అకౌంట్‌కు డబ్బులు పంపించారు. అనంతరం బంగారం తీసుకోవడానికి ప్రాసెస్‌కు వెళ్లగా ఆ ప్రాసెస్ కావడం లేదని తెలుసుకొని అభిలాష్‌రెడ్డిని తిరిగి డబ్బులు పంపించమని అడగగా ఇదే అదనుగా భావించిన అభిలాష్ ఇతర బ్యాంకు యాప్ ద్వారా డబ్బులు పంపినట్లు ఫేక్ ట్రాన్స్ఫర్ స్క్రీన్ షార్ట్స్ ను ఫోన్లో చూపించాడు.నమ్మిన బ్యాంకు సిబ్బంది డబ్బులు బ్యాంక్ అకౌంట్‌కు రాలేదని తెలుసుకొని అడగగా అప్పటినుంచి తప్పించుకొని తిరుగుతున్నాడు. దీంతో మోసపోయామని గ్రహించిన రిలయన్స్ క్రెడిట్ బ్యాంకు వారు మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తులో భాగంగా మంగళవారం అభిలాష్ రెడ్డిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు. గతంలో పీర్జాదిగూడ కార్పొరేషన్ పర్వతాపూర్ కు చెందిన ఓ బడా వ్యక్తిని మోసం చేసి రూ .45 లక్షల తీసుకొని మోసం చేశాడని ఫిర్యాదు కేసు నమోదు అయిందని పోలీసులు తెలిపారు.

# గాజులరామారంలో హైడ్రా కూల్చివేతలు



గాజుల రామారంలోని సర్వే నెంబర్ 354, ప్రభుత్వ భూమిలోని అక్రమలను తొలగిస్తున్న హైడ్రా, రెవెన్యూ అధికారులు

దుండిగల్, మే 6: కుత్బుల్లాపూర్ మండలం, గాజుల రామారంలోని లాల్ సాబ్ గూడా, సర్వేనెంబర్ 354, ప్రభుత్వ భూముల్లో వెలసిన కబ్జాలను హైడ్రా అధికారులు, స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి మంగళవారం కూల్చివేశారు. సర్వేనెంబర్ 354లో సుమారు 15 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా, ప్రైవేట్ విద్యా సంస్థ 5 ఎకరాలు ఆక్రమించగా, మరో 9 ఎకరాలను వివిధ పార్టీలకు చెందిన బడా నాయకులు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నట్లు హైడ్రాకు ఫిర్యాదులు అందాయి. ప్రభుత్వ భూముల చుట్టూ కంచెను ఏర్పాటు చేసి , గేట్లు పెట్టి, కిరాయి మనుషులను పహారా పెట్టి లోపలికి ఎవరు వెళ్లకుండా రౌడీ మూకలను కాపలాగా ఉంచి గత కొంతకాలంగా భూమిని స్వాహా చేస్తే ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో గత వారం రోజుల క్రితం హైడ్రా అధికారులు సర్వే నెంబర్ 354లోని ఆక్రమణలను పరిశీలించారు. ఈ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు నిర్మాణాలను జేసీబీతో కూల్చి వేయించారు. కార్యక్రమంలో హైడ్రా సీఐ నరేష్, రాజీవ్ సగృహ కార్పొరేషన్ ఏఈ నంద కుమార్, కుత్బుల్లాపూర్ మండల ఆర్ ఐ ఖలీల్, సర్వేయర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


## అక్రమ వలసదారులను పంపించాలి



తహసీల్దార్ స్వామికి వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నేతలు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 5: కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న అక్రమ వలసదారులను వెంటనే పంపించేలా చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి తహసీల్దార్ స్వామికి కూకట్‌పల్లి బీజేపీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు నేతృత్వంలో పార్టీ నేతలు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రవాద దాడి నేపథ్యంలో భారత ప్రభుత్వం ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయాలని లక్ష్యంతో పనిచేస్తుందని, దీనిలో భాగంగా దేశంలో నివసిస్తున్న పాకిస్థానీయుల వీసా గడువును కుదించారన్నారు. అక్రమంగా నివసిస్తున్న పాకిస్థానీయులను గుర్తించి వారి స్వదేశాలకు పంపించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బీజేపీ డివిజన్ అధ్యక్షుడు జి.వినోద్‌కుమార్ గౌడ్, పవన్, గోపి, సోమశేఖర్, భగవంతు, రవి, రమేష్, రాములు, కోటేశ్వర రావు, లహరి, సూరి, ప్రేమ్, వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## ప్రేమ విఫలం.. యువకుడు ఆత్మహత్య



డానియల్ (ఫైల్ )

జీడిమెట్ల, మే 6 : ప్రేమ విఫలమైందని ఓ యువకుడు ఫ్యాన్కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... చింతల్ చెరుకుపల్లి కాలనీకి చెందిన యండి. ఇస్తార్ రాణి కి ఒక కుమారుడు డానియల్ (19). ఆర్థిక ఇబ్బందుల కారణంగా తన కూమారుడిని 10వ తరగతి మధ్యలోనే ఆపి వేయించారు. ప్రైవేటు గా జాబ్ చేస్తాడు. అయితే ఈ నెల 5వ తేదీన సాయంత్రం 7:30 సమయంలో తల్లి ఫంక్షన్కు వెళ్లింది. మరుసటి రోజు ఉదయం ఇంటికి వచ్చి తలుపు తీయాలని డోరు కొట్టిన తీయకపోవడంతో ఫోన్ చేసిన లిఫ్ట్ చేయలేదు. దీంతో ఇంటిపైన ఉన్న వెంటిలెటర్ లోంచి చూడగా ఫ్యాన్కు తెలుపు రంగు చున్నీతో ఉరి వేసుకుని కనిపించాడు. తలుపులు పగులగొట్టి లొపలికి వెళ్లి ఫ్యాన్కు వెలాడుతూ కనిపించిన డానియల్‌ను కిందికి దింపి చూశాం అప్పటికే మృతి చెంది ఉన్నాడు. అయితే డానియల్కు ఇన్‌స్టాగ్రామ్లో ఒక అమ్మాయి పరిచయం అయింది. తనతోనే తరచు మాట్లాడేవాడు. ఎప్పుడు సోషల్ మీడియాలోనే ఉండే వాడని, ప్రేమ విఫలం అయిందని ఆత్మహత్య చేసుకుని ఉండొచ్చని తల్లి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించి దర్యాప్తు చేపట్టారు.

## గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు అరెస్టు

బాలానగర్, మే 6 : గంజాయి విక్రయిస్తున్న వ్యక్తులను బాలానగర్ పోలీసులు అరెస్ట్ చేసే వారి వద్ద ఐదు కిలోల గంజాయి, రెండు సెల్ ఫోన్ల స్వాధీనం చేసుకున్నారు. సీఐ నరసింహారాజు తెలిపిన కథనం ప్రకారం.... ఖమ్మం కొత్తగూడెం కు చెందిన కుక్కల సంపత్ (27) జగద్గిరిగుట్ట పాపిరెడ్డి నగర్ లో నివాసం ఉంటూ కార్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. ఆంధ్రప్రదేశ్ రాజమండ్రి కణుమూరు సాయి (29) నగరంలోని మణికొండ జైహింద్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. మరో వ్యక్తి లాల్ తప్పించుకొని పారిపోయాడు. ముగ్గురు వ్యక్తులు కలిసి బాలానగర్ లోని బీబీ ఆర్ హాస్పిటల్ సమీపంలో గల జీబ్రా క్రాసింగ్ వద్ద అనుమానాస్పదంగా వ్యవహరిస్తున్న వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వారి వద్ద 5 కిలోల గంజాయి అండ్ సెల్ ఫోన్లు లభించాయి. ఈ మేరకు వారిని అదుపులోకి తీసుకొని విచారించగా గంజాయి విక్రయిస్తున్నట్లు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## సైక్లింగ్ పోటీల్లో మెరిసిన సాయి చరణ్ యాదవ్



బ్రాంజ్ మెడల్ సాధించిన సాయి చరణ్ యాదవ్

నేరేడ్‌మెట్, మే 6: జాతీయ సైక్లింగ్ పోటీ ల్లో నేరేడ్‌మెట్ సైక్లిస్ట్ సాయి చరణ్ యాద వ్ మెరిశాడు. బీహార్ రాష్ట్రంలో జరుగుతున్న కేలో ఇండియా జాతీయ యువజన క్రీడల్లో బ్రాంజ్ మెడ ల్ సాధించాడు. తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించిన సాయి చరణ్ యా దవ్ సైక్లింగ్ విభాగంలో సత్తా చాటి రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టాడు. ఈ పోటీలు ఈ నెల 4 నుంచి 15తేది వరకు నిర్వహిస్తున్నారు. మంగళవారం జరిగిన పోటీల్లో సాయిచరణ్ యాదవ్ ఒక కిలోమీటర్ సైక్లింగ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి సత్తా చాటాడు. అందుకు కోచ్‌తో పాటు పలువురు అభినంచారు.

## యువకుడు అదృశ్యం



రితీష్ సింగ్ (ఫైల్ )

నేరేడ్‌మెట్, మే 6: యువకుడు అదృశ్యమైన ఘటన నేరే డ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.స్టేషన్ సీఐ సందీప్ కుమార్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బృం దా వన్ కాలనీ నివాసం ఉంటు న్న రితీష్ సింగ్ (25) మానసిక సమస్యతో ఇబ్బంది పడుతున్నాడు. ఈనెల 5న ఇంటి నుంచి బయటికి వెళ్లాడు. ఈరోజు వరకు తిరిగి రాలేదు. ఆయన కోసం వెతికినా ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారిస్తామని తెలిపారు.